# Dr. K.K.R GOWTHAM [E.M] HIGHSCHOOL:: GUDIVADA

**Class : X** **Time :**

**Sub : TELUGU** **Marks :**

===========================================================

**1. క్రింది ప్రశ్నలకు అడిగిన సమాధానాలు వ్రాయుము. 9 × 1 = 9**

1. కుటుంబ మర్మము చెప్పరాదు. ( గీతగీచిన పదానికి అర్థం వ్రాయుమ)
2. స్వభావము చేతనే ఐశ్వర్యం కలవాడు ( వ్యుత్పత్త్యర్థం గల పదం)
3. జ్యోత్స్న అంతటా విస్తరించింది ( పర్యాయపదాలు )
4. గురువు పాఠాలు చెప్పును ( నానార్థాలు)
5. ఆజ్ఞను పాటించాలి ( వికృతి)
6. విద్యార్థులు విహార యాత్రకు వెళ్ళారు. సముద్రము తీరాన విహరించారు. (లు,ల, న, ల సంధి రూపాన్ని గుర్తించండి)
7. మా తల్లిదండ్రి పట్టణానికి వెళ్ళాడు ( సమాసం పేరు)
8. బాగా చదివివే మార్కులు వస్తాయి. ( ఏ రకమైన వాక్యం)
9. నీవస్తావని బృందావని ఆశగ చూసేనయా ( ఏ అలంకారం)

**2. క్రింది వానిలో ఒక దానికి ప్రతి పదార్థమును వ్రాయండి 4 1 = 4**

ఆ కంతంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడునంగ లార్చెదవుమేలే ? లెస్సశాంతుడవే
నీకంటెన్ మతిహీనులే కటకటా నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంద భోజులు, శిలోంఛప్రముల్ తాపసుల్

( లేదా)

అనలజ్యోతుల నీపతివ్రతల బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఅగి యస్తధ్వస్తులైపోరి? వి
త్తనమే నిల్చునే? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన
జననీ హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే?

**3. ఈ క్రింది వాక్యాలు ఏ కాండములోనివో వ్రాయుము. 3 1 = 3**

1 ) విభీషణుడు శ్రీరాముడి శరణాగతి పొందాడు.

2 ) భరతుడు శ్రీరాముని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.

3 ) రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.

**4. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము. 9 2 = 18**

1 ) "జానపదుని జాబు" రచయితను గురించి వ్రాయుము.

2) "వచనకవిత" ప్రక్రియను వ్రాయుము.

3) "భిక్ష" పాఠ్యభాగ కవి గురించి వ్రాయుము.

4) "పీఠిక" ప్రక్రియ వ్రాయుము.

5) ఆచార్యనాగార్జునుడు గురించి వ్రాయుము.

6) "హనుమంతుని" పాత్ర స్వభావం వ్రాయుము.

7) రావణుని పాత్ర స్వభావం వ్రాయుము.

8) శ్రీరాముని పాత్ర స్వభావం వ్రాయుము. ×

9) "కాలం చాలా విలువైనది" ఎందుకు?

**5. ఈ క్రింది ప్రశ్నలకు 10 వాక్యములు మించకుండా సమాధానాలు వ్రాయుము.**

**4 4 = 16**

1 ) కోపం అన్నిటికి అనర్థ దాయకమని తెలిపి, దాన్ని భిక్ష పాఠం ఆధారంగా సమర్థించండి.

(లేదా )

సజ్జనుడి లక్షణాలు శతకమధురిమ పాఠం ఆధారంగా వ్రాయండి.

2 ) పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు దీన్ని సమర్థిస్తూ వ్రాయండి.

(లేదా )

గోరంత దీపాలు కథలో వృద్ధుని గూర్చి వ్రాయండి.

3 ) రామాయణం ఎందుకు చదవాలి?

(లేదా )

లంకాదహన వృత్తాంతాన్ని వివరించండి.

4 ) స్త్రీలను గౌరవించాలని తెలుపుతూ కొన్ని నినాదాలు వ్రాయండి.

(లేదా )

"అమ్మ ఒడి" పథకం గురించి వ్యాసమును వ్రాయండి.